తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 229 | శుక్రవారం 10 –01–2025 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in





# భూ భారతి చట్టానికి గవర్నర్ ఆమోదం

- ఇక ధరణి కష్టాలు తీరినట్టే
- వీలైనంత త్వరగా చట్టం తెస్తం
- ప్రజలకు మెరుగైన సేవలందిస్తం
- త్వరలో గ్రామ రెవెన్యూ ఆఫీసర్లు
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

భూ భారతి చట్టానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామన్నారు. సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం అమలు చేస్తామని చెప్పారు.

గత ప్రభుత్వం వ్యక్తిగత స్వార్థం కోసం రెవెన్యూ చట్టాన్ని ఛిన్నాభిన్నం చేసిందని ధ్వజమెత్తారు పొంగులేటి. తెలంగాణలో భూ సమస్య లేని గ్రామం లేదన్నారు. రెవెన్యూ పాలన చూసేందుకు ప్రతీ గ్రామానికో అధికారిని నియమిస్తామని తెలిపారు పొంగులేటి. తెలంగాణ భూ భారతి (భూ హక్కుల చట్టం)2024 బిల్లుకు 2024 డిసెంబర్ 20న అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే..

**భూ భారతి బిల్లులోని ప్రధానాంశాలు..**

అనుభవదారుడి వివరాలు కూడా రెవెన్యూ రికార్డులో నమోదు కానున్నాయి. అనుభవదారుడికి ఈ చట్టం రక్షణగా నిలుస్తుంది. ప్రస్తుత ధరణి చట్టంలో ఈ అవకాశం లేదు.

ధరణిలో ఉన్న తప్పులను సవరించడానికి, భూమి ఉండి కూడా కొత్త పాస్ పుస్తకాలు రాని వాళ్లకు (పార్టుబీ కేసులకు 18 లక్షల ఎకరాలు ) రికార్డులకు ఎక్కించి పాస్ పుస్తకాలను ఇచ్చే విధంగా కొత్త చట్టం రూపొందించారు.

మిగతా 2లో



## ఇక నుండి నెల,నెలకు గ్రామ పంచాయతీ ఉద్యోగుల జీతాలు

- గ్రీన్ చానెల్ ద్వారా చెల్లించాల్సిందిగా ఆదేశించిన సిఎం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామ పంచాయతీ ఉద్యోగుల జీతాలు ఇకపై నెల నెలా ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో చెల్లించాలన్న సీఎం రేవంత్ ఆదేశాలపై చర్యలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 92,351 మంది గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ప్రతి నెలా రూ.116కోట్లు జీతాలు చెల్లించాల్సి ఉండగా, గ్రీన్ చానెల్ ద్వారా వీటిని చెల్లించే విధానాన్ని అమలు చేయాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉపాధి హామీ పథకం బిల్లుల చెల్లింపుపై ప్రత్యేక దృష్టిసారించారు. గత ఏప్రిల్ నుండి రాష్ట్రవ్యాప్తంగా 1.26 లక్షల ఉపాధి పనులు పూర్తవగా, వాటికి సంబంధించిన బిల్లులను త్వరగా చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి విడుదలయ్యే నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ఉపాధి హామీ, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా రావాల్సిన నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రాబట్టాలని సీఎం అధికారులను సూచించారు.ఈ సమావేశంలో మంత్రులు ధనసరి సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై గ్రీవెన్స్ మాడ్యూల్

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలు
- ఇందిరమ్మ ఇళ్ల అప్డేట్ ఇచ్చిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్ ను తీసుకురావడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.గురువారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu.telangana.gov.in కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్‌కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా

మిగతా 2లో

## దిల్ రాజు .. సినిమాలు మానేసి కల్లు దుకాణం పెట్టుకో

- దేశపతి శ్రీనివాస్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రొడ్యూసర్ దిల్ రాజుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు బీఆర్ఎస్ నేత దేశపతి శ్రీనివాస్. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఫంక్షన్ లో దిల్ రాజు తెలంగాణ కల్చర్ ను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్ రాజుకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట .. తెలంగాణలో ఉండదట అని విమర్శించారు. తెలంగాణలో వైబ్ లేకపోతే.. ఇక్కడ సినిమాలు చేయటం మానుకోవాలన్నారు. ఇక్కడ వైబ్ ఉండదన్న దిల్ రాజు..తెలంగాణలో సినిమాలు మానుకుని కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకోవాలని సూచించారు దేశపతి. తెలంగాణ ఉద్యమ సమయంలో దిల్ రాజు ఏనాడు మద్దతివ్వలేదన్నారు.సంక్రాంతికి వస్తున్నాం మూవీ




ట్రైలర్ లాంచ్ లో మాట్లాడిన దిల్ రాజు.. ఏపీలో ప్రజలు సినిమాలతో అలరిస్తారు.. తెలంగాణ ప్రజలు కల్లు,మటన్ తో అలరిస్తారని వ్యాఖ్యానించారు. దీనిపై పలువురు బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

## కేటీఆర్ తో ముగిసిన ఏసీబీ విచారణ



- కేటీఆర్ ను దాదాపు ఆరున్నర గంటలపాటు విచారించిన ఏసీబీ
- విచారణకు ఎప్పుడు పిలిచినా రావాలని కేటీఆర్ కి తెలిపిన ఏసీబీ
- కేటీఆర్ ను అరెస్ట్ చేస్తారేమోనని ఆందోళన చెందిన బిఆర్ఎస్ వర్గాలు
- కేటీఆర్ వెంట న్యాయవాది రామచంద్రరావు హాజరు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో ఏసీబీ విచారణ ముగించింది. గురువారం దాదాపు ఆరున్నర గంటలపాటు విచారించారు. ఈ కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఫార్ములా

మిగతా 2లో



## విద్యాశాఖ కార్యదర్శిగా యోగితా రాణా!

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు.2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం

మిగతా 2లో

## గ్రామాల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కొత్త మార్గాలు వెతకాలి

- మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 2025లో "భారతదేశాన్ని అభివృద్ధి చేయడం, గ్రామీణ యువతను సాధికారత చేయడం" అనే అంశంపై రెండు రోజుల (జనవరి 8, 9) జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత్ భారత్ అభియాన్ సహకారంతో జరిగింది. ఈ కార్యక్రమం గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, సమాజ అభివృద్ధి కోసం అవసరమైన నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**ప్రజల సంపద, జ్ఞానం..**

ఈ టెక్నికల్ సెషన్ తరువాత రెండో రోజు భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు "డెవలప్డ్ ఇండియా@2047, వాయిస్ ఆఫ్ యూత్" పేరుతో ప్రత్యేక ప్రసంగం చేశారు. ఆయన ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కోసం నూతన మార్గాలను వెతకాలని సూచించారు. భారతదేశ అభివృద్ధి 143 కోట్ల మంది పౌరులకు, ముఖ్యంగా బలహీనవర్గాలకు ప్రయోజనం


మిగతా 2లో



## సంక్రాంతి ఎఫెక్ట్.. కిక్కిరిసిన హైదరాబాద్, సికింద్రాబాద్ బస్, రైల్వే స్టేషన్లు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్, సికిందరాబాద్ బస్, రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ రోజు రోజుకూ పెరుగుతోంది. నగరవాసులు పండుగకు తమ సొంత గ్రామాలకు తరలి వెళ్తుండటంతో హైదరాబాద్, జేబీఎస్ బస్టాండ్లతో పాటు కాచిగూడ, సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్లలో రద్దీ పెరిగిపోయింది.జంటనగరాల్లో అతిపెద్ద రైల్వేస్టేషన్‌గా గుర్తింపు పొందిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పండుగ రద్దీ నెలకొంది. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని 100 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. చాలా మంది టిక్కెట్లను వీకెండ్ కు బుక్ చేసుకోవడంతో రాబోయే కొద్ది రోజుల్లో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా జంటనగరాల్లోని




బస్ స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఎంజిబిఎస్, జూబ్లీ బస్ స్టేషన్ రెండూ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. పండుగ సందర్భంగా వాహనాల రాకపోకలతో జాతీయ, రాష్ట్ర రహదారు రద్దీగా మారాయి. హైదరాబాద్‌విజయవాడ హైవేపై గురువారం నుంచి భారీగా ట్రాఫిక్ పెరిగిపోయింది. రద్దీని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నప్పటికీ కార్లు, బస్సులు, ఇతర రవాణా వాహనాలు టోల్ ప్లాజాల వద్ద బారులు తీరుతున్నాయి.



## ఇంకో వెయ్యి కేసులు పెట్టినా ఎదుర్కొంటాం

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# భూ భారతి చట్టానికి గవర్నర్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఈ తరహా భూ సమస్యలను పరిష్కరించడానికి లేదా ఈ పని చేయడానికి లేదా సరి చేయడానికి తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం కల్పిస్తారు. ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డును పూర్తిగా ప్రక్షాళన చేసిన తర్వాతనే కొత్త చట్టం కింద రికార్డును నమోదు చేస్తారు. అప్పటివరకు ఇప్పుడున్న ధరణి రికార్డు తాత్కాలికంగానే కొనసాగుతుంది. ప్రక్షాళన చేసి కొత్త రికార్డును రూపొందిస్తారు. భవిష్యత్తులో భూ సర్వేను కూడా చేసి రికార్డును రూపొందించుకునే అవకాశం కల్పించనున్నారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెనువెంటనే మ్యుటేషన్ జరిగి పాస్ పుస్తకం వస్తుంది. ఒకవేళ ఏదైనా తప్పు జరిగితే అప్పీల్ చేసుకునే అవకాశం కూడా కొత్త చట్టం కల్పిస్తుంది.భవిష్యత్తులో భూవివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే చేయించి శాశ్వతంగా పరిష్కరించే విధానం అందుబాటులోకి వస్తుంది.మ్యుటేషన్‌కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుంది. పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ ఉంటుంది. దీంతో సరిహద్దు వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదు.వారసత్వ భూములకు నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయి. ఇంతకు ముందు ఎలాంటి




విచారణ లేకుండానే జారీ చేయడం అన్నదమ్ముల మధ్య, కుటుంబాలలో వివాదాలకు దారితీసింది. ఇక నుంచి ఈ పరిస్థితి ఉండదు.13బీ, 38ఈ, ఓఆర్‌సీ, లావుని పట్టా వంటి మార్గాల్లో భూమి వచ్చినప్పుడు పాస్‌పుస్తకాలు పొందే అవకాశం పాత చట్టంలోలేదు. వీరందరికీ కూడా పాస్ పుస్తకాలను ఆర్డీవో ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తుంది.సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ఈ చట్టం పరిష్కారం చూపుతుంది. పాత చట్టంలో ఈ అవకాశం లేదు. 2020 నవంబర్ 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభించనుంది.గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డును ఈ చట్టం కల్పిస్తుంది.భూ సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కారం కానున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ, ప్రత్యేకంగా భూమి ట్రిబ్యునల్ ఏర్పాటు జరుగనుంది. అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి వీటి సంఖ్యపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఏ విధమైన భూ సమస్యలున్నా కోర్టులకు వెళ్లకుండా జిల్లా స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుంది.ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది.గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా ప్రైవేట్‌లో బంధించింది. ఇప్పుడు భూభారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్‌ప్లే చేస్తారు. ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుని శిక్షించేలా కొత్త చట్టంలో నిబంధనలున్నాయి.ధరణిలో 33 మాడ్యూళ్లు (ఆప్షన్స్) ఉండగా.. ఇప్పుడు దాన్ని ఆరు మాడ్యూళ్లకు కుదించారు.రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ ఆఫీసుల్లో భద్రపరుస్తారు.ధరణిలో రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ లేదు. ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో తెలియని పరిస్థితి. ఇప్పుడు కొత్త చట్టం అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేస్తుంది.

## విద్యాశాఖ కార్యదర్శిగా యోగితా రాణా!

మొదటి పేజీ తరువాయి



సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు.

అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్, శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది.కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈరోజు ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈనామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.



## మీ టికెట్ యాప్.. అన్ని రకాల టికెట్ బుక్ చేసుకోవచ్చు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నామని తెలిపారు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు. తెలంగాణ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ సంస్థ రూపొందించిన మీ టికెట్ యాప్ ను లాంఛ్ చేశారు మంత్రి.

అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించామని చెప్పారు శ్రీధర్ బాబు. ఆర్టీసీ, మెట్రో , తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, పార్కులు, జూ, మ్యూజియం, ఇతర పర్యాటక స్థలాల విజిట్‌కు సంబంధించి ఈ యాప్ లో టికెట్ కొనొచ్చని తెలిపారు. రానురాను ఇలాంటి యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు శ్రీధర్ బాబు.

## స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం..

- **9 మంది మృతి**



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ముంగేలిలోని సర్గావ్‌లో ఇనుము తయారీ కర్మాగారంలోని చిమ్నీ కూలిపోయిన ఘటనలో 9 మంది మరణించగా మరింతమంది గాయపడ్డారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న సహాయక చర్యల సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రమాదం జరిగిన సమయంలో శిథిలాల క్రింద చిక్కుకున్న క్షతగాత్రులని రక్షించి చికిత్స కోసం దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ముంగేలి కలెక్టర్ రాహుల్ డియో మీడియాతో మాట్లాడుతూ ఇనుము తయారీ కర్మాగారంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. అలాగే భాదితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించి త్వరగా కోలుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. సహాయక చర్యల నిమిత్తం మరింత మంది ప్రభుత్వ అధికారులతోపాటు స్థానికుల నుంచి సహాయం కోరుతున్నట్లు వెల్లడించాడు.

ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇందులోభాగంగా "ముంగేలి జిల్లాలో ఉక్కు కర్మాగారంలో చిమ్నీ కుప్పకూలిన ఘటనలో కార్మికులు మరణించారని విచారకరమైన వార్త అందింది. మృతుల ఆత్మకు శాంతి చేకూర్చాలని మరియు వారి కుటుంబాలకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. శిథిలాల కింద కూరుకుపోయిన కార్మికుల భద్రత మరియు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని" అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు.




## తెలంగాణలో బీర్ల సరఫరా నిలిపివేతపై క్లారిటీ ఇచ్చిన యూబీఎల్..

- **తెలంగాణలో బీర్ల సరఫరా నిలిపివేతపై యూబీఎల్ వివరణ**
- **2019 నుంచి తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ధరలు పెంచలేదు: యూబీఎల్**
- **కొన్ని నెలలుగా నష్టాలు భరిస్తూ బీర్లు సరఫరా చేశాం: యూబీఎల్**
- **ధరలు సవరించాలని టీజీబీసీఎల్ ను అనేక సార్లు కోరాం: యూబీఎల్.**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో బీర్ల సరఫరా నిలిపివేతపై యూబీఎల్ వివరణ ఇచ్చింది. 2019 నుంచి తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ధరలు పెంచలేదని తెలిపింది. కొన్ని నెలలుగా నష్టాలు భరిస్తూ బీర్లు సరఫరా చేశాం.. ధరలు సవరించాలని టీజీబీసీఎల్‌ను అనేక సార్లు కోరామన్నారు. టీజీబీసీఎల్ నుంచి రావల్సిన బిల్లుల బకాయిలు కూడా భారంగా మారాయని యూబీఎల్ తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులకు, తక్కువ ధరతో బీర్ల సరఫరాకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. బీర్ల ధరలో సుమారు 70 శాతం ప్రభుత్వ పన్నులేనని యూబీఎల్ తెలిపింది. ధరలు సవరించాలని టీజీబీసీఎల్‌ను మరోసారి కోరుతున్నాం.. టీజీబీసీఎల్ సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు యూబీఎల్ వివరణ ఇచ్చింది.

కాగా.. బుధవారం నుంచి రాష్ట్రంలో బీర్ల సరఫరా నిలిచిపోయింది. భారీగా పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు చెల్లించడంతోపాటు బీర్ల ధరలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తూ కింగ్ ఫిషర్ కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం వేసవి కాలంలో కింగ్ ఫిషర్ బీర్లు పెద్ద ఎత్తున సరఫరా కాకపోవడంతో మద్యం షాపుల్లో నో స్టాక్ బోర్డులు కనిపించిన విషయం తెలిసిందే. ఎక్కువగా యువకులు బీర్లను తాగుతారు. ఒక్క తెలంగాణలోనే కాకుండా దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న బీర్‌గా కింగ్ ఫిషరేకు మంచి పేరు వచ్చింది. అయితే.. పండగకు ముందు బీర్ల సరఫరా నిలిచిపోవడంపై యువతకు ఒక బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి.



## గ్రామాల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కొత్త మార్గాలు వెతకాలి

మొదటి పేజీ తరువాయి




చేకూర్చాలని అన్నారు. ఆయన ఉద్ఘాటించిన ముఖ్యమైన అంశం "మన ప్రజల సంపద, జ్ఞానం, ఆనందాన్ని మనం పెంచాలి".

**వలసలు కట్టడి చేయాలి..**

భారతదేశం మన మాతృభూమి అని, దానిని కాపాడుకోవాలనే అభిరుచి మనకు ఉండాలన్నారు. ఆవిష్కరణలు సమర్థమైనవై, అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు పెరుగుతున్నాయని, ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న పరిష్కారాలను వెతకాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు విద్యార్థులకు సూచించారు. భారతదేశం గొప్ప కళాత్మక వారసత్వాన్ని కల్గి ఉందని, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడాలని వెంకయ్య కోరారు. సంస్కరణల పనితీరు పరివర్తనపై ప్రధాన మంత్రిగారు ఇచ్చిన మంత్రమైన "మనమే మార్పు తీసుకురావాలి, ప్రజలకు న్యాయం జరుగుతుందనే దిశలో సాగాలని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూడడం అవసరమని ఆయన వెల్లడించారు.

**సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధి..**

సదస్సు రెండో రోజు (గురువారం) టెక్నికల్ సెషన్లో డాక్టర్ ఆర్. రమేష్ రెంగసామి, హైదరాబాద్‌లోని అసోసియేట్ ప్రొఫెసర్, పౌర రంగాలు ఎదుర్కొంటున్న సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో ఆవిష్కరణల కీలక పాత్రను వివరిస్తూ ప్రసంగం చేశారు. ఆయన ఆవిష్కరణ, సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధి వ్యాపార నమూనాలతో వాటి సంబంధాన్ని వివరించారు.

**అట్టడుగు స్థాయి అభివృద్ధి**

ప్రొ. పి.కె. సింగ్ ఉన్నత్ భారత్ అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్, దీని ఆవిర్భావం, దృష్టి, లక్ష్యాలను వివరించారు. గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ అభివృద్ధి, అట్టడుగు స్థాయి అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాలపై దృష్టిసారించాలని ఆయన కోరారు.

**ఉన్నత్ భారత్ అభియాన్**

హైదరాబాద్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. బి. జె. రావు మాట్లాడుతూ ఉన్నత్ భారత్ అభియాన్ ప్రాముఖ్యత గురించి ప్రస్తావించారు. గ్రామీణ భారతదేశానికి విజ్ఞానం, నిధులు తీసుకెళ్లడంలో ఈ ప్రాజెక్ట్ పాత్రను ఆయన వివరించారు.



## కేటీఆర్ తో ముగిసిన ఏసీబీ విచారణ

మొదటి పేజీ తరువాయి

ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు.

**ఎప్పుడు పిలిచినా సిద్ధం..**

ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు తెలిపారు కేటీఆర్. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

**ఈ కేసులో రూ. 55 కోట్లు**

కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించడానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పూర్తి విచారణ కోసం కేటీఆర్ గురువారం ఉదయం ఏసీబీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట న్యాయవాది రామచంద్రరావు కూడా హాజరయ్యారు. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

**రాజకీయ వర్గాల్లో..**

ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్‌న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు.

## ఇంకో వెయ్యి కేసులు పెట్టినా ఎదుర్కొంటాం

- **బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



భాగ్యనగర ప్రతిష్ఠను పెంచడానికి, బ్రాండ్ ఇమేజ్ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయత్నాలు చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఫార్ములా ఈరేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు వెళ్లే ముందు నందినగర్లోని తన నివాసం వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు.

“హైదరాబాద్ను ప్రపంచపటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయత్నాలు చేశాను. అవి చాలావరకు ఫలించాయి. భారాస అధికారంలో ఉండగా మా బావమరుదులకు రూ.1,137కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదు. మంత్రిగా ఉంటూ కుమారుడి కంపెనీకి కాంట్రాక్టులు ఇవ్వలేదు. దానికి ప్రతిఫలంగా ల్యాండ్ క్రూజర్ కార్లు కొనలేదు. ఆ తెలివితేటలు సీఎం రేవంత్రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులకే ఉన్నాయి.

నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డను.. ఏ పని అయినా రాష్ట్రం కోసం, హైదరాబాద్ ప్రతిష్ఠ పెంచేందుకే చేశా. అరపైసా అవినీతి చేయలేదు.. చేయబోను.కొంతమంది కాంగ్రెస్ నేతలు నాపై బురద చల్లి పబ్బం గడుపుకొంటున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మేం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటాం.లగచర్లలో రైతులను జైల్లో పెట్టినా.. హైడ్రా పేరిట ఇళ్లు కూలగొట్టినా.. ఆరు గ్యారంటీలు అమలుచేయకపోయినా అడుగడుగునా మేం నిలదీశాం. కేసులు పెట్టి ఆ అంశాలను పక్కదోవ పట్టిస్తున్నామనుకోవడం రేవంత్రెడ్డి వల్ల కాదు. ఎన్నికల్లో మీరిచ్చిన 420హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇది కాదు.. ఇంకో వెయ్యి కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలు,చట్టాలు, రాజ్యాంగంపై మాకు సంపూర్ణ విశ్వాసం, గౌరవం ఉంది”అని కేటీఆర్ అన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లపై గ్రీవెన్స్ మాడ్యూల్

మొదటి పేజీ తరువాయి

అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయిందని స్పష్టం చేశారు. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని.. అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించామని అన్నారు. లబ్ధిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని.. చివరి లబ్ధిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ..

- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడాన్ని తప్పుపట్టిన బండి సంజయ్
- విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు కోట్లాది మంది ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది.

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడాన్ని బండి సంజయ్ తప్పుపట్టారు. విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు కోట్లాది మంది ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. 'ఆరోగ్య శ్రీ', ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుందని విమర్శించారు. ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించారు.. కానీ అసలు బిల్లులే చెల్లించకుండా, ఆరోగ్యశ్రీ సేవలే ప్రజలకు అందకుండా చేస్తుండటం ఎంతవరకు సమంజసం..? అని బండి సంజయ్ ప్రశ్నించారు. మీ ఏడాది పాలనా నిర్వాకం వల్ల రూ.వెయ్యి కోట్లకు పైగా ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయాయి.. మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా ఆరోగ్యశ్రీ సేవలందక పేదలు అల్లాడుతున్నారని బండి సంజయ్ తెలిపారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్‌తోపాటు మీ ప్రభుత్వ నిర్వాకంవల్ల రూ.7 వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి.. ఫీజు రీయంబర్స్‌మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు మూతపడే దుస్థితి నెలకొందని తెలిపారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వబోమని కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతుంటే ఏం చేస్తున్నారు..? అని బండి సంజయ్ ప్రశ్నించారు. మీ చేతగానితనం, నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని పేర్కొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం సిగ్గు చేటు అని బండి సంజయ్ ఆరోపించారు. అవేమైనా బ్యాంకు లోన్లా? వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి..? అని దుయ్యబట్టారు. ఇవ్వాల్సిన సొమ్మును సకాలంలో చెల్లించకపోవడమే కాకుండా.. ఓటీఎస్ పేరుతో కోత విధిస్తామని చెప్పడం దుర్మార్గం అని పేర్కొన్నారు. పేదలకు విద్య, వైద్యం అందించే విషయంలో మీరు చేతులెత్తేయడం దారుణం అని తెలిపారు. 2 లక్షల 75 వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ నుండి రూ.8 వేల కోట్లు చెల్లించి లక్షలాది మంది రోగులను, విద్యార్థులను ఆదుకోలేరా..? అని ప్రశ్నించారు. విదేశీ పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు, మూసీ పునరుజ్జీవం, ఫోర్త్ సిటీ పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న మీకు రూ.8 వేల కోట్లు చెల్లించేందుకు మనసు రావడం లేదా? అని అన్నారు. పేదల ప్రాణాలంటే మీకెంత చులకన ఉందో, విద్యార్థుల భవిష్యత్తుపట్ల మీకెంత చిన్నచూపు తేటతెల్లమవుతోందని అన్నారు. తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి.. లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల, పేదలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బండి సంజయ్ తెలిపారు.

# సీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాష్ట్రం దోపిడీకి గురైంది..

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



కేసీఆర్ కుటుంబంపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్వకుంట్ల తారక రామారావు అలియాస్ కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ లాగా గుర్తింపు పొందారని ఆరోపించారు. సుప్రీంకోర్టు, హైకోర్టులలో కేటీఆర్‌కు ఊరట లభించలేదు.. అందుకే మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని కేటీఆర్‌ను దుయ్యబట్టారు. కేటీఆర్‌కు హైదరాబాద్ పై ఒక స్పష్టత లేదు.. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో బావ, బామ్మర్ది ఎన్నో స్కామ్‌లకు పాల్పడ్డారని తెలిపారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అడ్డమైన జీవోలు ఇచ్చి ప్రభుత్వ భూములను ప్రైవేటు రంగానికి, బిల్డర్లకు ఇచ్చి డబ్బులు దోచుకు తిన్నారని పేర్కొన్నారు.కేటీఆర్ చేసిన అక్రమాలకు ఇప్పుడు కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారని బల్మూరి వెంకట్ తెలిపారు. కరీంనగర్ అక్రమ ఇసుక రవాణా చేసింది మీ తమ్ముడు, మీ బాబాయ్ కాదా.. అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో చెల్లె కవిత ఇరుక్కుని ఊసలు లెక్క పెట్టింది నిజం కాదా అని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లో అదానీతో కేసీఆర్ చేసుకున్న అక్రమ ఎలక్ట్రిసిటీ ఒప్పందాల సంగతేంటని అన్నారు. ఫోన్ టాపింగ్ విషయంలో ఆర్థిక, రాజకీయ అంశాలను చేర్చి దోపిడీకి తెర లేపింది కేటీఆర్ అని బల్మూరి వెంకట్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాష్ట్రం దోపిడీకి గురైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని బల్మూరి వెంకట్ అన్నారు. ఐటీ రంగంలో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని.. ఒక బోగస్ ప్రచారానికి కేటీఆర్ తెరలేపాడని ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో కేటీఆర్ చేసిన అవినీతి చిట్టాను ఒక్కొక్కటిగా వెలుగులోకి తెస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ స్కీమ్ తీసుకువచ్చిన స్కామ్‌కు దారి తీసింది.. ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించి నీ నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలని కేటీఆర్‌కు సూచించారు. దోపిడీకి పాల్పడిన కేటీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం నమ్మే పరిస్థితి లేదని బల్మూరి వెంకట్ తెలిపారు.

# తాత లేని జీవితం నాకొద్దు..

- కంటతడి పెట్టిస్తున్న మనవడి సూసైడ్ నోట్!

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



తాత, మనవళ్ల బంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీరిద్దరి మధ్య బాండింగ్‌కు ఏ బంధం సరిపోదు. ఎప్పుడూ తాత తాత అంటూ వెంట తిరుగుతూనే ఉంటాడు మనవడు. ఇక తాత కూడా మనవడ్ని ఒక్క నిమిషం విడచిపెట్టకుండా ఉండలేడు. వీరి అనుబంధాన్ని మాటల్లో చెప్పలేం. చిన్న తనంలో తల్లిదండ్రుల ప్రేమ ఒకెత్తయితే.. వారికన్నా తాత ప్రేమ మరో అద్భుతమైన ప్రపంచం. ఎంతో అల్లారు ముద్దుగా చూసుకుంటాడు తాత. తల్లి దండ్రులు తన బిడ్డను కొట్టినా.. మందలించినా ఊరుకోడు. తనతో పాటే బయటకు తీసుకుపోతాడు. కావాల్సింది కొనిస్తాడు. మనవడి ఆనందం కోసం ఏదైనా చేస్తాడు. మరి అలాంటి తాత మరణిస్తే.. దాన్ని తట్టుకోవడం మనవడికి చాలా కష్టం. గుండెలు పగిలేంతలా ఏడుస్తాడు. తాత ఇక లేడని తెలిసి తనలో తానే కుమిలిపోతాడు. తాజాగా అలాంటిదే జరిగింది.

తన తాత హఠాన్మరణాన్ని ఓ మనవడు తట్టుకోలేకపోయాడు. ఎంతో మనస్థాపానికి గురయ్యాడు. అనంతరం తన తాత దగ్గరకు వెళ్లిపోతానని ఒక సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం అందుకు సంబంధించిన సూసైడ్ నోట్ తన తాతతో మనవడికి ఉన్న అనుబంధాన్ని వివరిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే.

**తాత అంటే చాలా ఇష్టం**

మనోజ్(27) అనే యువకుడు తన ఫ్యామిలీతో కలిసి హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొంపల్లి శివాలయం సమీపంలో నివాసం ఉంటున్నాడు. ఇక మనోజ్‌కు తన తాతయ్య అంటే చాలా ఇష్టం. అయితే మూడు నెలల క్రితం అతడి తాతయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మనోజ్ ఎంతో మనోవేదనకు గురయ్యాడు.

**మనస్థాపంలో మృతి**

తాత మరణించినప్పటి నుంచి మనోజ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో తరచూ తన ఇంట్లో వాళ్లతో.. తాత పిలుస్తున్నాడు.. తాతయ్య దగ్గరకు వెళ్లిపోతానంటూ చెప్పేవాడు. ఈ తరుణంలోనే ఒకరోజు షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇక దీనికి ముందు ఒక సూసైడ్ నోట్ రాసి పక్కన పెట్టాడు. అందులో తన ఆత్మహత్యకు గల కారణాన్ని వివరించాడు. "అమ్మ నాన్న నన్ను క్షమించండి. నాకు తాత గుర్తొస్తున్నాడు. అందుకే వెళ్లిపోతున్నాను" అంటూ అందులో రాసి ఉంది. ప్రస్తుతం ఆ నోట్ వైరల్ కావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జాతి జాగృతి కోసం.. బంజారా భగవద్గీత

- కేతావత్ సోమలాల

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



పురాణాల ప్రకారం, దైవత్వాన్ని పొందిన మొట్టమొదటి ధార్మిక గ్రంథం భగవద్గీత. దీన్ని భారతీయ సంస్కృతి, సంస్కారాలను ప్రభావితం చేసిన జ్ఞాన ప్రవాహంగా పరిగణిస్తారు. హిందువులకు ఎంతో పవిత్రమైన ఆధ్యాత్మిక గ్రంథం. మనిషి ఎలా మసులు కోవాలి.. కష్టసుఖాల్లో ఎలా వ్యవహరించాలి తదితర విషయాలపై మానవాళిని సన్మార్గంలో నడిపే పవిత్ర గ్రంథం భగవద్గీత. భారతీయ సంస్కృతికి గోపురం వంటి గీతను సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు మానవ ప్రపంచానికి అందించారు. దాదాపు ప్రపంచంలోనే అన్ని భాషల్లోకి అనువదించబడినా బంజారాలకు మాత్రం చేరలేదు. దాంతో వారికి భగవద్గీత సారాన్ని అందించాలని అనుకున్నారు హబ్సిగూడవాసి కేతావత్ సోమ్‌లాల. తన జాతి జాగృతం కోసం మొక్కవోని సంకల్పంతో 16 నెలలు శ్రమించి భగవద్గీతలోని 701 శ్లోకాలను బంజారాభాషలోకి అనువదించారు. తెలుగు లిపిలో బంజారాలకు సులభంగా అర్థమయ్యే రీతిలో గీతను మలిచి అందజేశారు. యాదాద్రి, భువనగిరి జిల్లాలోని ఆకుతోట బావి తండాకు చెందిన సోమ్‌లాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తించి వీఆర్ఎస్ తీసుకున్నారు. విద్యార్థి దశలోనే బంజారాలను చైతన్యపరుస్తూ 200లకుపైగా పాటలు రాశారు. తండాలు తిరుగుతూ ఈ పాటలు పాడి బంజారాలను ఉత్తేజపరిచారు. విద్యార్థి దశలోనే బంజారా భాషలోకి అనువాదం చేసేందుకు ఎంతో శ్రమించారు. బంజారా భాషలో మల్లె మొగ్గ అనే పదాన్ని ఏమంటారో తెలుసుకోవడం కోసం తిరగని తండా లేదు. పువ్వడా అంటారని తెలుసుకొని ఆ పదాన్ని గీతలోకి చేర్చారు. దాదాపు 50 భగవద్గీతలు చదివి 1988 ఆగస్టు నెలలో అనువాదం మొదలుపెట్టారు. దాదాపు 16 నెలలు కృషి చేస్తే పూర్తయింది. కానీ ముద్రణకు మాత్రం 25 ఏళ్లు నిరీక్షించాల్సి వచ్చింది. బంజారా భగవద్గీతను అప్పటి టీటీడీ ప్రెస్ అధికారి రవ్వ శ్రీహరి సహకారంతో తిరుమల బ్రహ్మోత్సవాల్లో అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎల్ దత్తు, జడ్జి రమణ ఆవిష్కరించారు. బంజారాల కోసం అనువదించిన భగవద్గీతతో పాటు ది హిస్టరీ ఆఫ్ బంజారా, బంజారా గీతమాల వంటి రచనలు చేసిన సోమ్‌లాల్‌కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది. 2024 సంవత్సరం ఏప్రిల్ నెలలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. 2001లో ఆల్ ఇండియా బంజారా సేవా సమితి ముంబై వారు సోమ్‌లాల్‌కు బంజారా జానపద బ్రహ్మ అనే అవార్డు అందించారు. మాజీ సీఎం కేసీఆర్ బంజారా సాహిత్యానికి సోమలాల్ చేస్తున్న సేవలను గుర్తించి బంగారు కంకణం తొడిగారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం ఆయనను అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన జనగామలోని ప్రభుత్వ హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న సమయంలో ఈ హాస్టల్ పక్కనే ఉన్న గీత మందిరం నుంచి ప్రతిరోజూ ఉదయం లౌడ్ స్పీకర్‌లో వినిపించే గీతా శ్లోకాలను వింటూ స్ఫూర్తి పొందారు. వెనుకబడిన తన బంజారా సమాజానికి గీతా సారాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు.

> "మనం నిశ్శబ్దం గా ఉన్నామంటే,
> అవతలి మనిషి మనల్ని అంచనా వేయడానికి భయపడాలి..!!"
> -రాధికా ప్రియ

# రెస్టారెంట్లలో మిగిలిపోయిన ఆహారం పేదలకు... స్విగ్గీ ప్రత్యేక కార్యక్రమం

- ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ సామాజిక బాధ్యత
- స్విగ్గీ సర్వ్స్ కార్యక్రమం ప్రారంభం
- రెస్టారెంట్లలో ఆహారం వృథా కాకుండా... ఆ ఆహారం పేదలకు అందజేత
- 33 నగరాల్లో స్విగ్గీ సర్వ్స్ సేవలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ సామాజిక బాధ్యతతో చేపడతున్న కార్యక్రమం పేరు... స్విగ్గీ సర్వ్స్. రెస్టారెంట్లలో నిత్యం ఎంతో ఆహారం మిగిలిపోతుంటుంది. అలా మిగిలిపోయిన ఆహారం వృథా కాకుండా... పేదలకు అందించాలన్న సదుద్దేశంతో స్విగ్గీ నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కోసం స్విగ్గీ... రాబిన్ హుడ్ ఆర్మీ అనే సామాజిక సేవా సంస్థతో చేతులు కలిపింది. దీనిపై స్విగ్గీ సీఈవో రోహిత్ కపూర్ స్పందించారు. స్విగ్గీ సర్వ్స్ కార్యక్రమాన్ని దేశంలోని 33 నగరాల్లో చేపడుతున్నామని చెప్పారు. దీన్ని మరిన్ని నగరాలకు విస్తరిస్తామని తెలిపారు. తమ కార్యాచరణ వల్ల ఆహారం వృథా అవడం అనే సమస్యే ఉండదని, అటు పేదలకు కూడా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించాలి..

- కిషన్ నాయక్ గిరిజన యువ నాయకులు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



గిరిజనుల ఆరాధ్య దైవం, సమాజ సంస్కర్త మరియు ధార్మిక యువ నాయకుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారికంగా పెంచాలని గిరిజన యువ నాయకులు కిషన్ నాయక్ అన్నారు. వారు మాట్లాడుతూ సేవాలు కేవలం బంజారాల సమాజానికే కాకుండా, మొత్తం హిందూ ధర్మానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అహింసను ప్రతిపాదికంగా తీసుకుని హింసను పాపమని, మత్తు పదార్థాలు మరియు ధూమపానం శాపమని హెచ్చరించారు. కుల, మత, వర్గ విభజనలను నిర్మూలించి సమాజంలో సమానత్వానికి కృషి చేశారు. బంజారాల పరువు, ప్రతిష్టను పునర్ నిర్మించారు. గిరిజనుల సంచార జీవనశైలిని స్థిరీకరించి, వ్యవస్థీకృత జీవన విధానాన్ని ప్రవేశపెట్టారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు మరియు సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని కిషన్ నాయక్ అన్నారు. ఆయన జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఉత్సవం గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా, సమాజంలోని ప్రతి వర్గానికి సేవాలాల్ మహారాజ్ యొక్క ఆధ్యాత్మిక, సామాజిక విశిష్టతను చాటి చెప్పేందుకు ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.



# లోపలకు వచ్చినంత మాత్రాన దాడి చేస్తారా?

- సినీనటుడు మోహన్‌బాబును ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- జర్నలిస్ట్‌పై దాడి కేసులో విచారణ
- వచ్చేనెల 13వ తేదీకి వాయిదా
- అప్పటి వరకూ మోహన్‌బాబుపై బలవంతపు చర్యలొద్దు
- రాష్ట్ర పోలీసులకు సుప్రీంకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఇంటి లోపలకు వచ్చినంత మాత్రాన జర్నలిస్ట్‌పై దాడి చేస్తారా'అంటూ సినీనటుడు మంచు మోహన్‌బాబును సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. మరోపక్క మోహన్‌బాబుపై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ రాష్ట్ర పోలీసులకు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. గతేడాది డిసెంబర్ 10న జల్‌పల్లిలోని తన నివాసం వద్ద జర్నలిస్ట్‌పై దాడి కేసులో మోహన్‌బాబుకు హైకోర్టులో ముందస్తు బెయిల్ రాలేదు. దీంతో ఆయన డిసెంబర్ 24న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. జర్నలిస్ట్‌పై దాడి జరిగిన సందర్భాన్ని మోహన్‌బాబు తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనానికి తెలిపారు. క్షణికావేశంలో మోహన్‌బాబు జర్నలిస్ట్ మైక్ లాక్కొని, అదే మైక్‌ను విసిరారన్నారు. అయితే ఈ ఘటనపై బహిరంగ క్షమాపణలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, అవసరమైతే బాధిత జర్నలిస్ట్‌కు నష్టపరిహారం చెల్లించేందుకు సుముఖంగా ఉన్నారని అభ్యర్థించారు. దవడ విరగడంతో.. పైపు ద్వారా ఆహారం మోహన్‌బాబు దాడి చేయడం వల్లే జర్నలిస్ట్ దవడ విరిగిందని ఆయన తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసు కెళ్లారు. ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని కోరేందుకే మోహన్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి ఆస్పత్రికి వెళ్లారని ధర్మాసనానికి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముకుల్ రోహత్గీ జోక్యం చేసుకొని మోహన్‌బాబు జర్నలిస్ట్‌ను బెదిరించలేదని, అయినా హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారన్నారు. మోహన్‌బాబు ఇంటిపైకి 20-30 మంది వచ్చారని, ఇది అతిక్రమణ కిందకు వస్తుందని చెప్పారు. మోహన్‌బాబు పేరున్న నటుడని, ఎవరినైనా చంపడం, బాధపెట్టడం ఆయనకు ఇష్టం లేదని ముకుల్ రోహత్గీ ధర్మాసనానికి తెలిపారు.

**ప్రతివాదులకు నోటీసులు జారీ**

ఈ వాదనలపై జస్టిస్ దులియా స్పందిస్తూ.. ఎవరైనా ఇంటిలోపలకు వచ్చినంత మాత్రాన దాడి చేస్తారా అని మోహన్‌బాబు తరపు అడ్వొకేట్ రోహిత్గీని ప్రశ్నించారు. అయితే ఇరుపక్షాలు వాదనలు విన్న ధర్మాసనం..ప్రతివాదిగా ఉన్న బాధితుడు పరిహారం కోరుకుంటున్నారా చెప్పాలని కోరింది. దీనిపై జర్నలిస్ట్ న్యాయవాదితో మాట్లాడి, ఆయనకు ఏం కావాలో చేస్తానని ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. దీంతో తదుపరి విచారణ వరకు మోహన్‌బాబుపై బలవంతపు చర్యలు వద్దని పోలీసులను ఆదేశించింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి, జర్నలిస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 13కు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది.

# హెచ్ఎంపీవీ వైరస్ అంత ప్రమాదకరమైనదేమీ కాదు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




హ్యూమన్ మెటాప్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) వైరస్ ఒక ఫ్లూ వంటిదని, సాధారణ నియమాలు పాటిస్తే తగ్గిపోతుందని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్ పేర్కొన్నారు. ఈ వైరస్ చిన్నపాటి లక్షణాలతో వచ్చే వైరస్ అన్నారు. దానిని నియంత్రిస్తే ఎలాంటి ప్రమాదం లేదన్నారు. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపే ఒక రకమైన వైరస్ అన్నారు. హెచ్ఎంపీవీని మొదట 2001లోనే గుర్తించారని, ఇదేమీ కొత్త వైరస్ కాదన్నారు.

అధిక జనాభా ఉన్న ప్రాంతాలలో ఇది సోకుతుందని.. మన రాష్ట్రంలో ఈ లక్షణాలు ఏమీ లేవన్నారు. హెచ్ఎంటీవీ లక్షణాలు తేలికపాటి జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ వ్యాధుల వరకు ఉంటాయని రవీంద్ర నాయక్ పేర్కొన్నారు. జ్వరం, దగ్గు, ముక్కుదిబ్బడ, గొంతునొప్పి, శ్వాసలో ఇబ్బందుల్లాంటి సాధారణ లక్షణాలు ఉంటాయని ఆయన వివరించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, దీర్ఘకాలిక గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వారు కొద్దిగా అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఎంపీవీని గుర్తించడానికి పీసీఆర్ పరీక్ష, యాంటిజెన్ డిటెక్షన్, సిరాలజికల్ పరీక్షలు చేయవచ్చన్నారు. దీని నివారణ కోసం తరచుగా చేతులు కడుక్కోవడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు రుమాలును ఉపయోగించడం, అస్వస్థతగా ఉన్న వారి నుంచి దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ కోవిడ్ కాలంలో అన్ని వసతులు సౌకర్యాలతో సమర్థంగా ఉందన్నారు. ఈ వ్యాధి అంత ప్రమాదకరమైనది కాదని, చలికాలంలో వచ్చే చిన్నపాటి ఫ్లూగా ఉంటుందని, ప్రజలు భయాందోళనకు గురికావద్దని రవీంద్ర నాయక్ సూచించారు.

# ఎవరిది తప్పు?తిరుపతి తొక్కిసలాటపై రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు నాయకులు తమ సంతాపం తెలిపారు. తిరుపతిలోని విష్ణునివాసం వద్ద బుధవారం రాత్రి ఈ దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆరుమంది దుర్మరణం పాలయ్యారు. వారిలో అయిదుమంది మహిళలు ఉన్నారు. 41 మంది గాయపడ్డారు. వాళ్లందరినీ శ్రీవేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), శ్రీవేంకటేశ్వర రామ్‌నారాయణ్ రూయా ఆసుపత్రులకు తరలించారు .ఈ ఘటనపై తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ శాసన సభ్యుడు టీ రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి అంటే హిందువులకు చాలా పవిత్రమైన రోజు అని టీ రాజా సింగ్ అన్నారు. పవిత్రమైన రోజు కావడం వల్ల లక్షలాది మంది హిందువులు తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని అనుకుంటారని చెప్పారు. ప్రతి సంవత్సరం తిరుమలలో చాలా వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం జరుగుతుంటుందని, లక్షలాదిమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారని గుర్తు చేశారు. ఇప్పుడు తిరుపతిలో తొక్కిసలాట చోటు చేసుకుని ఆరుమంది మరణించారని, 48 మంది గాయపడ్డారని, ఇందులో ఎవరి తప్పు ఉందని టీ రాజా సింగ్ ప్రశ్నించారు. తప్పు ఎవరిదనే విషయంపై చాలా లోతుగా దర్యాప్తు జరిపించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేస్తోన్నానని అన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించాలి

- గిరిజన యువ నాయకుడు కిషన్ నాయక్



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
గిరిజనుల ఆరాధ్య దైవం, సమాజ సంస్కర్త, మరియు ధార్మిక నాయకుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గిరిజన యువ నాయకుడు కిషన్ నాయక్ అన్నారు. సేవాలాల్ కేవలం బంజారాల సమాజానికే కాకుండా, మొత్తం హిందూ ధర్మానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అహింసను ప్రాతిపదికగా తీసుకుని హింసను పాపమని, మత్తు పదార్థాలు మరియు ధూమపానం శాపమని హెచ్చరించారు. కుల, మత, వర్ణ విభజనలను నిర్మూలించి సమాజంలో సమానత్వానికి కృషి చేశారు. బంజారాల పరువు ప్రతిష్ఠను పునర్నిర్మించారు. గిరిజనుల సంచార జీవనశైలిని స్థిరీకరించి, వ్యవస్థీకృత జీవన విధానాన్ని ప్రవేశపెట్టారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు మరియు సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని, ఆయన జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఉత్సవం గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా, సమాజంలోని ప్రతి వర్గానికి సేవాలాల్ మహారాజ్ యొక్క ఆధ్యాత్మిక, సామాజిక విశిష్టతను చాటి చెప్పేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.



# ఇంటింటికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం అల్వల గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్న రెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన బాధితురాలు కె .సత్యమ్మ భర్త ప్రతాప్ రెడ్డి 7000/వేల రూపాయలు, గొల్ల చిన్న రాములు 10000/వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కి, గ్రామ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ కాంత్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, చెన్నయ్య, కుపి రెడ్డి లక్ష్మీ కాంత్ రెడ్డి,రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డి, ఎల్ల గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

- గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.



# విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని చికోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను,షెడ్యూల కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ను పరిశీలించారు మెనూ అమలు తీరును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వనపర్తి కి తరలి వెళ్లిన వెల్టూర్ కాంగ్రెస్ శ్రేణులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వనపర్తి పర్యటనలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పిలుపుమేరకు పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి కి తరలి వెళ్లారు. వనపర్తి లో కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యకర్తల సమావేశానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్టూరు గ్రామం నుంచి పెద్ద ఎత్తున వాహనంలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషితో నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని, ఇట్టి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి ,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి లు హాజరై పలు విద్యుత్ సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు మరియు కార్యకర్తల సమావేశానికి తరలి వెళ్తున్నట్టు జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, యువ నాయకుడు వడ్డే శేఖర్, సీనియర్ నాయకులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, గుండెల ఆంజనేయులు, పట్నం సత్యన్న, అనంత రెడ్డి, ప్రేమ్ సాగర్, నాగభూషణ్, డి అశోక్, పట్నం దశరథ, బండి చంద్రయ్య, గుండెల శుభాష్, తదితరులు పాల్గొన్నారు.



# బాణాపురంలో జూనియర్ లైన్ మెన్ మాచర్ల కుమారస్వామికి సన్మానం

**జనగాం,తెలంగాణ ముచ్చట్లు:**
జనగామ బాణాపురం కాలనీలో విద్యుత్ సంస్థకు జేఎల్ఎం (జూనియర్ లైన్‌మన్) గా సేవలందించిన మాచర్ల కుమారస్వామిని స్థానికులు ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను గుర్తిస్తూ, కాలనీ ప్రజలు కనకదుర్గమ్మ సాక్షిగా ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ, “నా సేవలను గుర్తించిన ప్రతి ఒక్కరికీ నేను రుణపడి ఉంటాను. ఈ గుర్తింపు పొందడానికి కారణమైన నా సంస్థకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని,” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాణాపురం కాలనీ మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# వడ్లకొండ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**జనగాం,తెలంగాణ ముచ్చట్లు:**
జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామం కురుమవాడలో సీడీఫ్ నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవ చూపారు. రోడ్డు నిర్మాణం గ్రామ అభివృద్ధిలో కీలకమైన ముందడుగు కావడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజె అనిల్ ముదిరాజ్, గ్రామ నాయకులు దండబోయిన ధర్మేందర్, నామాల వేంకటేష్, గాజె మధు, గౌరిగే యుగేందర్, గుండె సుమన్ రాజ్, నామాల యాదగిరి, గువ్వా సంజీవ, మడికంటి నర్సింహా రెడ్డి, కొర్నేపాక విష్ణు, గోనె శ్రీనివాస్, కొలనుపాక కృష్ణ, యూత్ నాయకులు కొలనుపాక రాజు, పేరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్స్ డే సందర్భంగా ఫ్రీగా హెల్త్ చెక్ అప్

**బాల్కొండ,తెలంగాణ ముచ్చట్లు**
భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో కస్టమర్స్ డే జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎల్.కే హాస్పిటల్ డాక్టర్ ఎం.అశోక్ ఆద్వర్యంలో ఫ్రీగా హెల్త్, షుగర్,బి టెస్టు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ డి.ఆర్ ఎచ్. రోషన్ సవాయి,నిజామాబాద్ ఎస్ ఓ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.ప్రతి ఏడాది జనవరి 9 కస్టమర్స్ డే జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రాజు,ముఖేష్,భూషణ్, పెట్రోల్ బంక్ స్టాఫ్ పాల్గొన్నారు.



# సత్తుపల్లి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి నియోజకవర్గంలోని తాల్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా గురువారం దశదిన కర్మ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా నాయకులు వాసిరెడ్డి రామనాథన్ తదితరులు పాల్గొన్నారు.




# హెవీ వెహికిల్స్ నడిపే డ్రైవర్లు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ నడపాలి

- హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వాహనాలను ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ నడపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని, జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు. శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భముగా డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జిఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీకి భారీ బలాన్నిచ్చేలా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. పెనుబల్లి మండలం వి.యం. బంజార్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ భూక్య పంతులు, మండల ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్‌తో పాటు బానోత్ బాలాజీ, ఏ. భద్ర, టీ. రాములు, హరియా, శంకర్, సత్యం, సోము, బాలాజీ నాయక్ తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు ప్రజలకు మరింత సేవ చేయడానికి అనుకూలంగా పనిచేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామరావు, కీసరి శ్రీనివాసరెడ్డి, వంగా దామోదర్, మిట్టపల్లి కిరణ్, మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీ, నిరంజన్ గౌడ్, మేకతోటి కృష్ణయ్య, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక




# రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం

- వనపర్తి జిల్లాలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో పర్యటించి సుమారు రూ. 23.30 కోట్ల నిధులతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో రూ. 2.06 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం , గోపాల్పేట మండల పరిధి లోని ఎదుట్ల గ్రామంలో రూ.1.96 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వనపర్తి పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వనపర్తి మండలానికి చెందిన కాశీంనగర్, నాగవరం, మెట్టుపల్లి, చిననగుంట పల్లి, పెద్దమందడి మండలానికి సంబంధించిన పామిరెడ్డిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, శ్రీరంగాపురం మండలానికి సంబంధించిన నగరాల ఉప విద్యుత్ కేంద్రాలను శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న 50 మంది రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం వనపర్తి జిల్లా ఐడిఓసి పైన పునరుద్ధరణీయ విద్యుత్ శక్తిని సృష్టించేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని అదేవిధంగా మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామని తెలియజేశారు. ఇందుకు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని దుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో నేడు రెండు విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించడంతోపాటు మరో ఏడూ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటింకార్యక్రమాలకి ఇప్పటికీ రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రతి వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 26 నుండి అర్హులైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు రైతు భరోసాగా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని జనవరి 26 నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా రుణమాఫీ కానివారు ఉంటే వారికి సైతం రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ.. రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివర్లో జిల్లాలో భారీ రుణ మేలా, భారీ జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల నివారణకు రూ. 40 కోట్లు మంజూరు చేశారని నేడు మరో 24 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 14 సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటిని స్వంత భవనాలు నిర్మించుకునేందుకు రూ. 92 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెబ్బేరు లో ఒక సబ్ స్టేషన్, 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రం, ఘనపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీ ని గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రూ. 78 వేల కోట్లు ఖర్చించేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈయు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా 2025 క్యాలెండర్ గురువారం ఆవిష్కరించబడింది.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ, “గెజిటెడ్ అధికారులు జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను విజయవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు నాకెప్పుడూ సిద్ధంగా ఉంటాను. గెజిటెడ్ అధికారుల సంఘ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు పూర్తి సహకారం అందిస్తాను,” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి పెరుమాండ్ల రాజేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోల రాజేష్, శ్రీనివాస్, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాధవరెడ్డి, పెద్ది ఆంజనేయులు, శ్రీనివాసరావు, సంతోష్, సతీష్ రెడ్డి, శేషగిరి, యాజ్దాని, విక్రమ్, వినయ్, సాయిరాజ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష సమావేశం

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గురువారం, హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో, ఎల్కతుర్తి మరియు భీమదేవరపల్లి మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ, ఎల్కతుర్తి జంక్షన్ వద్ద రెండు వైపులా లెవెలింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం పనులు కూడా త్వరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.ఆర్ అండ్ బి పనుల వివరాలు కూడా అధికారులచే కలెక్టర్ కు తెలియజేయబడ్డాయి. పంచాయతీ రాజ్ శాఖ కార్యాలను కూడా త్వరగా పూర్తి చేయాలని, పాఠశాలల ఆధునీకరణ పనులు సమర్థవంతంగా కొనసాగించాలనీ ఆదేశించారు. కలెక్టర్, కార్యాలయాల్లో ఏ పనులు పెండింగ్‌లో ఉంటే, వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆహ్వానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, సీపీవో సత్య నారాయణ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీ ఈడబ్ల్యూఐడీసీ డీఈ రవీందర్, కుడా ఈఈ భీం రావు, తహసీల్దార్లు ప్రవీణ్ కుమార్, జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.




## ఆదాయపన్ను నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

- ఆదాయపన్ను రిటర్న్స్ పై అవగాహన కార్యక్రమం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ఆదాయపన్ను నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అందులో భాగంగా రికవరీలు, మినహాయింపులపై సమగ్ర సమాచారాన్ని అందించేందుకు డి.డి.ఓ ల బాధ్యత పెరుగుతుందని హనుమకొండ ఆదాయపన్ను అధికారి సి. మహేందర్ బాబు తెలిపారు.గురువారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్ తో కలిసి డీడీవో లకు, ఇతర ఉద్యోగులకు ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, సి. మహేందర్ బాబు మాట్లాడుతూ,“ఆదాయపన్ను ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ పన్ను ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతాయి” అని చెప్పారు. ఆయన ఇంకా తెలిపారు, “త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి. వేతన ఆదాయం కోసం ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కోసం ఫారం 26క్యూ సమర్పించాలి. వాటిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యం” అని వెల్లడించారు. అలాగే, డీడీవో లను పాఠాలుగా ప్రేరేపిస్తూ, వారి క్రిడెన్షియల్‌లను రహస్యంగా ఉంచుకోవాలని, మరియు ఎవరికీ వాటిని షేర్ చేయవద్దని ఆయన సూచించారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేత దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెనాల్టీ విధించబడతుందని హెచ్చరించారు. డీడీవో లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలు విధానం, త్రైమాసిక, వార్షిక రిటర్న్స్ సమర్పణ తదితర వివరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు ట్రెజరీ అధికారి అన్వర్ హుస్సేన్, ఐటి ఇన్స్పెక్టర్ అవినాష్, టి. రాజు, ఇతర అధికారులు, అలాగే డీడీవో లు, పన్ను విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి15 లోపు ఎయిడ్ టు వాలంటరీ సంస్థలు దరఖాస్తు చేయాలి

- గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

ఫిబ్రవరి15 లోపు ఎయిడ్ టు వాలంటరీ సంస్థలు దరఖాస్తు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనర్ గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కొరకు పాటుపడే (ఎయిడ్ టు వాలంటరీ ఆర్గనైజేషన్) ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థల నుండి 202425 సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్లు, అర్హత కలిగిన వారు ఫిబ్రవరి 15 లోగా ఆన్ లైన్ వెబ్ సైట్ (http:/ngo.tribal.gov.in) ద్వారా దరఖాస్తు చేసి హార్డ్ కాపీలను ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం నందు సమర్పించాలని, పూర్తి వివరాల కొరకు కార్యాలయ పని రోజులలో సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## రోడ్డు నియమాలు పాటించాలి

**భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు**

రోడ్డు ప్రమాదాల నివా రణకు భద్రత నిబంధనలు విధిగా పాటించాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు పేర్కొన్నారు.రోడ్డు భద్రతా వారోత్సవాల నేపథ్యంలో గురువారం ముల్కనూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొత్తకొండ గ్రామంలో వాహనదారులు, డ్రైవర్లు, గ్రామస్తుల కు అవగాహన కల్పిచారు. ఎస్సై మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. ఓవర్ టేక్, రోడ్డు క్రాస్ చేసే సందర్భంలో ముందు, వెనుక వాహనాల రాకపోకలను తప్పనిసరిగా గమనించాలన్నారు. ద్విచక్ర వాహన దారులు ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.




## 114 మందిని బైండోవర్ చేసిన సత్తుపల్లి ఇన్స్పెక్టర్

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కోడి పందెలను నియంత్రించేందుకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపట్టినట్లు సత్తుపల్లి ఇన్స్పెక్టర్ కరణ్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాటరాయుళ్లు, కోడిపందెం కేసుల్లో ఉన్న పాత నిందితులు, కోడి కత్తులు తయారు చేసే వారు, కట్టే వారిని మొత్తం 114 మందిని బైండోవర్ చేసినట్లు సత్తుపల్లి పట్టణ సీఐ కిరణ్ వివరించారు. బుధవారం 54 మందిని, గురువారం 63 మందిని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో హాజరుపరిచి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, కోడిపందేలు మరియు పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంక్రాంతి పండుగను ఉద్దేశించి, కోడిపందేలు మరియు జూదం నిర్వహణను నివారించేందుకు మండల, గ్రామస్థాయిలో నిఘా ఏర్పాటు చేయాలని, కోడి పందేలు నిర్వహించేందుకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లను ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన చెప్పారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో నోట్‌బుక్స్ పంపిణీ

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కీ.శే. మట్టా ఆరోగ్యమ్మ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. “నేను కూడా ఈ పాఠశాలలోనే చదివాను. ఇక్కడి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు పాఠశాల పేరు మీద రూ. 5 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తానని నిర్ణయించుకున్నాను,” అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు ఫయాజ్, మానుకోట ప్రసాద్, విజయ సారధి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

**సైదాపూర్, తెలంగాణ ముచ్చట్లు**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా దంచనాల శ్రీనివాస్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన పని తీరును గుర్తించి రాష్ట్ర పార్టీ అధ్యక్షుల విభాగంలో భాగంగా గురువారం ఎన్నికల అధికారి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సారంగుల అమర్నాథ్ ప్రకటన చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్





## మాజీ ఎంపిటిసి దామోదర్‌ను కలిసి ఆరోగ్య వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం గట్లఖానాపురం మాజీ ఎంపిటిసి దామోదర్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై కోలుకున్న అనంతరం ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గురువారం సాయంత్రం ఇంటికి వెళ్లి ఆయనతో కాసేపు మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆరోగ్యం కుదుటపడేంతవరకు తాను అన్ని విధాల సహకరిస్తారని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. దామోదర్ కుటుంబ సభ్యులు తమకు మొదటి నుంచి అన్ని విధాలుగా సహకరిస్తూ వస్తున్న ఎమ్మెల్యే కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.



## పెద్ద అంబర్పేట్ లో పిస్తా హౌస్ ప్రారంభం

- ప్రారంభించిన మల్ రెడ్డి రాంరెడ్డి,

**పెద్ద అంబర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో విజయవాడ నేషనల్ హైవే 65 కు పిస్తా హౌస్ ప్రారంభోత్సవం చేసినట్లు పిస్తా హౌస్ ఫౌండర్ అండ్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ మజీద్,నిర్వాహకులు సాయికుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ....పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విజయవాడ నేషనల్ హైవే 65 నందు మా బ్రాంచ్ ని ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు, మావద్ద బేకరీ ఐటమ్స్ తో పాటు రెస్టారెంట్, అరబిక్ మండి, ఇరానీ చాయ్, రుచికరమైన చికెన్, మటన్ బిర్యానీ ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్, ఇబ్రహీంపట్నం బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు తీగల కృష్ణారెడ్డి, బిజెపి సామ రంగా రెడ్డి,తీగల అనిత రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్మన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి , పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, బొర్ర అనురాధ సురేష్, పసుల రాజేందర్ రెడ్డి, విద్యా విజయేందర్ రెడ్డి,మజ్జిగ లక్ష్మ రెడ్డి, ఓరుగంటి కొండల్,సాయికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, తెలంగాణ ముచ్చట్లు**

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సింగరేణి సి ఎస్ ఆర్ నిధులతో నిర్వహించిన పలు అభివృద్ధి పనులకు గురువారం నాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (గవర్నమెంట్ కంపెనీ) మణుగూరు ఏరియా సౌజన్యంతో మణుగూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీఎస్ ఆర్ 202425 కింద, వివిధ అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయబడినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు 10 లక్షల అంచనా తో త్రాగునీరు ఆర్ వో ప్లాంట్ నిర్మాణం మరియు 35 లక్షలు ఖర్చుతో స్టాఫ్ రూమ్ నిర్మాణం 25లక్షలు మేజర్ రిపేర్ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు సింగరేణి సౌజన్యంతో విద్యారంగం మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని ఈ పనులు ప్రాంతంలోని ప్రజలకు అమూల్యమైన సేవలు అందించేందుకు దోహదపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం

**'రైతులకు అండగా ఎఫ్ఎస్‌సీఎస్'**

**తుర్కయంజాల్, తెలంగాణ ముచ్చట్లు**

రైతులకు, రైతు కుటుంబాలకు సహకార సంఘాలు అండగా నిలుస్తున్నాయని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలో రైతు కోట్ల బాబుగౌడ్ ఆకస్మికంగా చనిపోయారు. దీంతో బాబుగౌడ్ భార్య లావణ్యకు తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.25వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రైతులకు ఎఫ్ఎస్‌సీఎస్ అండగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమానికే తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, బ్యాంకు సెక్రటరీ వై.రాందాసు, పలువురు రైతులు పాల్గొన్నారు.



# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని



అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు. డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు. డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ మాట్లాడుతూ ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు. ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన శాఖ లక్ష్యం పూర్తి చేయాలి

- జిల్లా ఉద్యాన అధికారి టి నాగయ్య

**నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు**

సూర్యాపేట జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే పథకముల లక్ష్యంను పూర్తి చేసేందుకు, అధికారులు, ఆయిల్ పామ్, డ్రిప్ కంపెనీ సిబ్బంది కృషి చేయాలనీ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. గురువారం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లోఉద్యాన అధికారులు, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ, డ్రిప్ కంపెనీ, సిబ్బందితో ఆయిల్ ఫామ్ సాగు, డ్రిప్ సరఫరా పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతు లు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంది కావున ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. 202425 ఆర్థిక సంవత్సరంలో సూర్యాపేట జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన సాగు లక్ష్యం 2500 ఎకరాలు ఉందని అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను సమానవ్యం చేసుకొని ఈ సంవత్సరం జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం సాధించాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందించే రాయితిలను రైతులకు వివరించి నీటి వసతి ఉన్న రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేలా చూడాలని సూచించారు. తుంపరా, బిందు సేద్యం కొరకు ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని, అందుకు డ్రిప్ కంపెనీ సిబ్బంది త్వరితగతిన డ్రిప్ పరికరాలు సరఫరా చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారులు, మహేష్, కట్ట స్వాతి, ప్రదీప్తి, ప్రమిత , సూపరిండెంట్ నరహరి, ఎం ఐ ఇంజనీర్ నరేష్,ఆయిల్ ఫామ్ మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ లు, , వివిధ డ్రిఫ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎండు గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

**నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు**

నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సూర్యాపేటలోని హైటెక్ బస్టాండ్ పరిసరాల్లో సూర్యాపేట ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించినారు.ఈ తనిఖీలలో భాగంగా 175 గ్రాముల ఎండు గంజాయిని కలిగి ఉన్న బీహార్ రాష్ట్రంలోని పాట్నాకు చెందిన పప్పురే అనే ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారని, తదుపరి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై సురేందర్ బెనర్జీ, హెడ్ కానిస్టేబుల్ లు గఫూర్, నజీర్, కానిస్టేబుళ్లు శ్రీను, వనజ,క్రాంతి, మోయిన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్టు విధిగా ధరించాలి

- అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎడిషినల్ యస్పి

**నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు**

ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ర్యాలీని ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడలి ఎన్టీఆర్ పార్క్ దగ్గర బైక్ ర్యాలి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని తెలిపారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, సూర్యాపేట టూవిలర్స్ అసోసియేషన్ వారు అందజేసిన హెల్మెట్ లు కలెక్టర్ అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించారు. అనంతరం ర్యాలీ ప్రాధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ యస్పి నాగేశ్వరరావు, ఆర్ టిఓ సురేష్ రేడ్డి, ఎంవీఐ లు యస్ .జయ ప్రకాష్ రెడ్డి, ఎ.ఆధిత్య , ఎయమ్ వి ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# కక్ష సాధింపు చర్యలతో కేటీఆర్ ను అరెస్టు చేయాలని చూస్తున్నారు

- భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ" మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చెయ్య చాతకాకనే కక్ష్య సాధింపు చర్యలకు దిగుతుందన్నారు. కేవలం కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగానే కేటీఆర్ ను అరెస్టు చెయ్యాలని ఉవ్విళ్లూరుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని కేటీఆర్ అడుగడుగునా అడ్డుపడుతున్నారు. అందుకే ఈ వేధింపులు చేస్తున్నారని రేవంత్ రెడ్డి తాను జైల్లోకి వెళ్ళాడు కాబట్టి ఏదో ఒకరకంగా కేటీఆర్ ను జైల్లో పెట్టాలని చూస్తున్నారు. హైడ్రా మూసిలలో తనకు అడ్డు పడుతున్నాడని తన లక్ష కోట్ల అవినీతికి కాపలాగా ఉన్నాడనే కేటీఆర్ పై రేవంత్ రెడ్డి రివేంజ్ తీసుకోవాలనీ

**అందుకే రేవంత్ రెడ్డికి బదులు ఆయనను రివేంజ్ రెడ్డి అంటే బాగుంటుంది.**

ఈ ఫార్ములా కేసు ఓ పసలేని కేసు కొండను తవ్వి ఎలకను పట్టినట్టుంది రేవంత్ రెడ్డి వ్యవహారం. ఏడాది శ్రమించి ఒక పసలేని కేసుపెట్టారు. ఈ ఫార్ములా రెస్ వల్ల హైదారాబాద్ బ్రాండ్ ఇమేజ్ ప్రపంచ స్థాయిలో వెలిగిపోయింది.ప్రపంచ నగరాలతో పోటీ పడి మరీ కేటీఆర్ నాయకత్వంలో ఈ ఫార్ములా రేసు హైదారాబాద్ కు వచ్చింది. ముందస్తుగా ఈ ఫార్ములా రేసు నిర్వహణకు డబ్బులు చెల్లించినప్పటికి రేసును రద్దు చేసినందుకు రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలిఅన్నారు. తన పంతం నెగ్గించుకోవడానికి కేటీఆర్ ను అరెస్టు చెయ్యాలని చూస్తున్నారు. కానీ, నిజం నిలకడగా తేలుతుంది. ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నోరు ఎంత బిగ్గరగా చేసుకొని అరిచినా ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుస్తాయి.మొబైల్ ఫోన్ చేతిలో ఉన్న ప్రతీ యువకుడికి ఈ ఫార్ములా రేసు వల్ల రాష్ట్రానికి కలిగిన ఉపయోగం నష్టం అన్ని తెలుసు. రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య వ్యవస్థల మీద నమ్మకం ఉన్న వ్యక్తిగా కేటీఆర్ విచారణ హాజరయ్యారు.కేటీఆర్ తన హక్కులకు లోబడి తన లాయర్ తో పాటు హాజరు అవు తామంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిరాకరించింది.కానీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. అదే కాంగ్రెస్ కు పెద్ద చెంప పెట్టు అని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన తప్పు తెలుసుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.

# మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

యదాద్రి భువనగిరి, తెలంగాణ ముచ్చట్లు



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరా మహిళా శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వసతి గృహాలు, వరదలకు కొట్టుకుపోయిన పెండింగ్ పనులు తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపిడిఓలు ఎంఈఓలు ఎంపీఓలు, ఈఈలు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్* మాట్లాడుతూ "జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల కింద 309 పాఠశాలలను గుర్తించగా వాటిలో 220 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని మిగిలిన పాఠశాలల్లో గల పెండింగ్ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేసి పనుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. అలాగే పనులకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్ పొందాలని బిల్లుల చెల్లింపు నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.

వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలి

వసతి గృహాలు అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల మౌలిక సదుపాయాల కల్పనకు పారిశుధ్య నిర్వహణలో భాగంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని చెత్తచెదారాన్ని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని దోమల బెడద లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిరోజూ ఫాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులతో ఎంఈఓలు సమావేశాలు నిర్వహించి సమీక్షించి, దిశానిర్దేశం చేయాలని సూచించారు.

వరదల పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

వరదల కారణంగా కొట్టుకుపోయిన సీసీ రోడ్లు లైటింగ్ పెండింగ్ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తిచేయాలని అందుకు సంబంధించిన బిల్లుల రికార్డులను అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

**స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి**

స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ ల నిర్మాణానికి యాప్ లో పూర్తి వివరాలతో చిత్రాలను నమోదు చేయాలని, పెండింగ్ టాయిలెట్ ల నిర్మాణాల ప్రతిపాదనలు పంపించాలని స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు.

**ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను వంద శాతం సేకరించాలి**

ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను సమయానుగుణంగా వంద శాతం సేకరించాలని, పన్నుల సేకరణలో వేగం పెంచాలని, అలాగే వాణిజ్య వాణిజ్యేతరల వారీగా ట్రాకింగ్ షీట్ సరైన విధంగా నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్ ను పర్యవేక్షిస్తూ, నివేదికను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

**ప్రతి మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలి**

ఇందిరా మహిళా శక్తి పథకం కింద బ్యాంక్ లింకేజ్ 81 శాతంగా ఉందని, రాష్ట్రంలో 5వ స్థానంలో ఉందని అలాగే స్త్రీ నిధి కింద రికవరీలో 67 శాతంగా ఉందని, రాష్ట్రంలో 17వ స్థానంలో ఉందన్నారు. రికవరీలో 120 శాతం కంటే ఎక్కువగా నిర్దేశిత లక్ష్యాల వారీగా ప్రగతి సాధించాలని ఏపీఎంలను ఆదేశించారు. ఈ పథకం అమలును మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని, అందుకు తగ్గట్లుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, జనవరి 26లోపు ప్రతి మండలంలోని అన్ని ఎంపిడిఓ తహసీల్దార్ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పాడి, పశు, కోళ్ల పెంపకం వంటి గ్రౌండింగ్ ను వంద శాతం పూర్తిచేయాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి మండలంలో బ్రిక్ తయారీ యూనిట్ ల ఏర్పాటుకు సంబంధిత అధికారుల శిక్షణకు పంపించాలని, నీటి సంరక్షణలో భాగంగా జాతీయ నీటి పురస్కారాల నామినేషన్ లకు ఉత్తమ గ్రామ పంచాయతీల వారీగా స్పష్టమైన, మంచి చిత్రాలను పంపించాలని తెలిపారు. అంతకుముందు ఈ అంశాలపై సంబంధిత అధికారులతో క్షుణ్ణంగా సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీ షా డీఆర్డీఏ వసంత డీఈఓ రమేష్, డీపీఓ స్వరూప సీపీఓ పాపయ్య, ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ డీఈఈలు ఏఈఈలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.





# పోలీసు సేవలపై 'ఫీడ్‌బ్యాక్'కు క్యూఆర్ కోడ్

ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసుల పనితీరు, వారిపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా పోలీసు కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో డీజీపీ డా.జితేందర్ గురువారం సమావేశం నిర్వహించారు. నూతన విధానాన్ని డీజీపీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... క్యూఆర్ కోడ్ పోస్టర్లను అన్ని కార్యాలయాలతో పాటు స్టేషన్లలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదనపు డీసీపీలు నరేశ్‌కుమార్, ప్రసాద్‌రావు, శిక్షణ ఐపీఎస్ అధికారి రుత్విక్‌సాయి పాల్గొన్నారు.



# మయన్మార్‌లోని గ్రామంపై సైన్యం వైమానిక దాడి

- 40మంది మృతి

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్

మయన్మార్‌లో సైన్యం దురాగతాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పటికే అనేక మందిని పొట్టనబెట్టుకున్న అక్కడి సైన్యం, తాజాగా ఓ సాయుధ మైనార్టీ గ్రూపు ఆధీనంలో ఉన్న గ్రామంపై వైమానిక దాడులకు తెగబడింది. ఈ ఘటనలో కనీసం 40 మంది మృతి చెందగా 20 మందికి పైగా గాయపడినట్లు స్థానిక స్వచ్ఛంద సంస్థ అధికారులు వెల్లడించారు. పశ్చిమ రఖైన్ రాష్ట్రంలో రామ్రీ ద్వీపంలో అరకాన్ ఆర్మీ ఆధీనంలో ఉన్న క్యాక్ నీ మావ్ అనే గ్రామంపై జరిగిన దాడుల్లో వందలాది ఇళ్లు ధ్వంసమైనట్లు తెలిపారు. దీంతో అక్కడ తీవ్ర విషాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ఆ గ్రామంలో ఇంటర్నెట్ సర్వీసులు, సెల్‌ఫోన్ సేవలను మాత్రం నిలిపివేశారు. భారత్ బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న రఖైన్ ప్రాంతం ప్రస్తుతం అరకాన్ ఆర్మీ నియంత్రణలో ఉంది.2021 ఫిబ్రవరిలో ఆంగ్ సాన్ సూచీ సారథ్యంలోని ప్రజా ప్రభుత్వాన్ని గద్దె దించి అధికారం లాక్కున్నప్పటి నుంచి సైనిక పాలనను వ్యతిరేకించే వారిపై దురాగతాలు పెచ్చుమీరుతున్నాయి. ఎదురు తిరిగే వారిని అణిచివేసేందుకు సైన్యం పెద్ద ఎత్తున వైమానిక దాడులకు తెగబడుతోంది. తిరుగుబాటు దళాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి. శాంతియుత ప్రదర్శనల్ని అణిచివేసేందుకు ప్రయత్నించడం వల్ల అనేకమంది సైనిక పాలనను వ్యతిరేకిస్తూ ఆయుధాలు చేతబట్టాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయి.



# హాలీవుడ్‌లో కార్చిచ్చు విధ్వంసం

- ఇళ్లు ఖాళీచేసిన సెలెబ్రిటీలు
- వందలాది నిర్మాణాలు దగ్ధం

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్

అమెరికా లాస్‌ఎంజెలెస్‌లో చెలరేగిన కార్చిచ్చులు తీవ్రరూపం దాల్చాయి. బుధవారం రాత్రి హాలీవుడ్ హిల్స్‌లో చెలరేగిన రాకాసి మంటలు ఐదుగురిని బలితీసుకున్నాయి. అక్కడి ప్రఖ్యాత ప్రదేశాలను ప్రమాదంలో పడేశాయి. కార్చిచ్చు ధాటికి లక్షమందికి పైగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సివచ్చింది. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ ప్రాంతానికి కిలో మీటరు దూరంలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో గ్రామన్స్ చైనీస్ థియేటర్, మేడమ్ టుస్సాడ్స్ చట్టు ముట్టు ఉన్న వీధుల్లో సైరన్ మోతలతో ట్రాఫిక్ కిక్కిరిసిపోయింది. మంటలపై నీళ్లు పోయడానికి తక్కువ ఎత్తులో ఎగురుతున్న హెలికాప్టర్ల భారీ శబ్ధాలతో అక్కడ పరిస్థితి గందరగోళంగా తయారైంది. ప్రజలు సూట్‌కేసులు పట్టుకుని హోటళ్లు, నివాసాల నుంచి బయటకు వచ్చే కాలినడకన సురక్షిత ప్రాంతాలకు బయలుదేరారు. కొంతమంది మంటల వైపు వెళ్లి ఆ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించారు

**అగ్నికి ఆహుతైన 1000పైగా నిర్మాణాలు**

1000 కంటే ఎక్కువ నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అందులో ఎక్కువగా ఇళ్లు ఉన్నాయి. లాస్‌ఎంజెలెస్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో 1.3 లక్షల మందిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. బుధవారం గాలుల తీవ్రత కాస్త తగ్గినా పరిస్థితి ఇంకా అదుపులోకి రాలేదు. పక్కరాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. అయితే నాలుగు చోట్ల భారీగా మంటలు చెలరేగుతున్నాయి.లాస్ ఏంజెలెస్‌లో పాలిసాడ్స్ చార్టర్ హై స్కూల్ సహా అరడజనుకు పైగా పాఠశాలలు కార్చిచ్చు ధాటికి దగ్ధమయ్యాయి. 1976లో వచ్చిన హార్రర్ సినిమా క్యారీతో పాటు అనేక సినిమాల్లో ఈ పాఠశాల కనిపించిందని అధికారులు తెలిపారు.

**మైళ్ల మేర కాలిన దృశ్యాలే!**

లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌కు పశ్చిమాన ఉన్న పసిఫిక్ తీరంలోని నివాస ప్రాంతాలను కార్చిచ్చు నేలమట్టం చేసింది. పసిఫిక్ పాలిసాడ్స్‌లోని గ్రాసరీ స్టోర్స్ , బ్యాంకులను శిథిలాలుగా మార్చింది. కొండలతో ఉన్న ఈ ప్రాంతంలో సెలెబ్రిటీలు ఎక్కువగా నివాసం ఉంటారు. లాస్ ఏంజెలెస్ అధునిక చరిత్రలో ఇది అత్యంత విధ్వంసకరమైన అగ్నిప్రమాదంగా ఎల్ఏ కౌంటీ అగ్నిమాపక చీఫ్ ఆంథోనీ మర్రోన్ పేర్కొన్నారు. ఇక్కడ కాలిఫోర్నియా మిషన్ స్టైల్‌లో నిర్మించిన ఇళ్లను కార్చిచ్చు ఒక బ్లాక్ తర్వాత మరో బ్లాక్‌కు విస్తరించి పూర్తిగా శిథిలాలుగా మార్చింది. స్విమ్మింగ్ పూల్స్ నల్లగా మారిపోయి. కాలిపోయిన ఇళ్ల అవశేషాలు, నల్లగా మారిన పంపు, గేట్‌లు, కరిగిన టైర్లపై స్పోర్ట్స్ కార్లు పడిపోయినట్లు అక్కడ కిలోమీటర్ల మేర ఇదే దృశ్యం కనిపిస్తోంది.తప్పించుకోవడాని టైం లేక!మంటలు చాలా వేగంగా విస్తరిస్తున్నందున చాలా మంది తప్పించుకోవడాని సమయం కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కొందరు పోలీసుల పెట్రోలింగ్ కారులో ఆశ్రయం పొందారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వారిని వీల్ చైర్లలో బయటకు తీసుకువచ్చారు.

**హాలీవుడ్ నటుల ఇళ్లు దగ్ధం**

ధనవంతులు, సెలబ్రిటీలకు నిలయమైన కాలాబాసాస్, శాంటా మోనికాతో సంపన్న ప్రాంతాల వైపు మంటలు విస్తరిస్తున్నాయి. మార్క్ హామిల్, మాండీ మూర్, జేమ్స్‌వుడ్స్ వంటి హాలీవుడ్ స్టార్‌లు ఇళ్లు ఖాళీ చేయాల్సి వచ్చింది.

**ఫెడరల్ ఎమర్జెన్సీ**

కార్చిచ్చు గురించి తెలుసుకోవడానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గవర్నర్ గవిన్ న్యూసమ్‌తో భేటీ అయ్యారు. శాంటా మోనికా అగ్నిమాపక కేంద్రానికి చేరుకున్న బైడెన్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫెడరల్ ఎమర్జెన్సీ ప్రకటనపై సంతకం చేశారు. అంతేకాకుండా సహాయక చర్యలు మరింత ముమ్మరం చేయడానికి నేషనల్ గార్డ్ దళాలను పంపించారు.

అయితే, లాస్ ఏంజెలెస్‌లో అగ్నికీలలను అదుపు చేయడంలో విఫలమైన కాలిఫోర్నియా గవర్నర్ గవిన్‌న్యూసమ్ రాజీనామా చేయాలని కాబోయే అధ్యక్షుడు ట్రంప్ డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి వాటర్ మేనేజ్‌మెంట్‌లో జరిగిన లోపాలను ఈ అగ్ని ప్రమాదాలు తెలియజేస్తున్నాయన్నారు.

**మంటల్లో కాలిపోయిన ప్రముఖ ప్రాంతాలు**

కార్చిచ్చు వ్యాప్తిస్తున్న నేపథ్యంలో అనేక హాలీవుడ్ స్టూడియోలు, ప్రొడక్షన్‌ను నిలిపివేశాయి. పసాదేనా, పసిఫిక్ పాలిసాడ్స్ మధ్య ఉన్న తమ థీమ్ పార్క్‌ను యోనివర్సల్ స్టూడియోస్ మూసివేసింది.

**బైడెన్ లాస్ట్ ఫారిన్ టూర్ రద్దు**

అధ్యక్షుడిగా జోబైడెన్ ఇటలీ, రోమ్‌లలో పర్యటించాల్సి ఉంది.తన పదవీకాలంలో చివరిదైన ఈవిదేశీపర్యటనను రద్దు చేసుకొన్నట్లు శ్వేత సౌధం ప్రకటించింది. ఆయన లాస్‌ఎంజెలెస్‌లో పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షిస్తున్నారు.







# ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

- నీళ్ళలో చేపలా ప్రజా సంఘాలునాయకత్వం పని చేయాలి
- ప్రజా సంఘాల ప్రాక్షన్ కమిటీ ల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో
- యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు

వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:

హైదరాబాద్ బాగ్ లింగం పల్లి లోని ఓంకార్ భవన్ లో కామ్రేడ్ వనం సుధాకర్ అధ్యక్షతన యంసిపిఐ(యు) ప్రజా సంఘాల రాష్ట్ర స్థాయి ప్రాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రజా సంఘాల కార్యకర్తలు నీళ్ళలో చేపల లాగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రజా పోరాటాల ను నిర్మించాలని పిలుపు నిచ్చారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ని ప్రభుత్వ రంగం ను నిర్వీర్యం చేసి ప్రైవేటు రంగం ను ప్రోత్సాహించి ప్రజలపై అనేక రకాల దోపిడీ కి రాచబాట వేస్తున్నది అని అన్నారు. రూపాయి విలువ దినం దినం పతనం కావడం వలన దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, ఆకాశం అంటి, ప్రజలు కొనుగోలు శక్తి పడి పోయి పేదరికం,నిరుద్యోగం, అసమానతలు విపరీతంగా పెరుగుతోంది అని, నేడు విద్య, వైద్యం,సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతుంది అని వీటికి వ్యతిరేకంగా అన్ని ప్రజా సంఘాల ప్రజా ఉద్యమాలను నిర్మాణం నకు పూనుకోవాలి అని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి**

పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటి సాకులు చెపుతూ, గత బి ఆర్ యస్ పాలకులు చేసిన అప్పులు తీర్చలేని, వడ్డీ లకు అప్పులు తెస్తున్నాం అని చెపుతూ ఈ ఏడాది కాలంలో ఒక లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి పాలన చేస్తున్నారని అప్పులు తీర్చటానికి, చేసిన వాగ్దానాలను అమలుచేయడం కోసం రాష్ట్రంలో ఉన్న సంపన్న వర్గాల పై అభివృద్ధి పేరుతో పన్ను వేసి అదే విధంగా ఇంకా అనేక ఆదాయ మార్గాలు ఉన్నప్పటికీ పాలకులు చొరవ చూపటం లేదు అని వీటిన్నింటిపై ప్రజల్లోకి వెళ్లి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమార స్వామి, వరికుప్పల వెంకన్న, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్, మంద రవి, వి. తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగాల రాగసుద, మైదం శెట్టి రమేష్, కుసుంబ బాపురావు, అంగడి పుష్ప, కన్నం సంధ్య, తాండ్ర కళావతి, తుడుం అనిల్ కుమార్, తాండ్ర కళావతి, గడ్డం నాగార్జున, కన్నం వెంకన్న, గాదె మల్లేష్, మాలోతు జబ్బార్ నాయక్, ఈ, కిష్టయ్య గార్లు పాల్గొన్నారు.



# ఐఏఎస్ స్టూడెంట్స్‌కు 'ఛాయ్ వాలే బాబా' ఫ్రీ కోచింగ్

తెలంగాణ ముచ్చట్లు సెంట్రల్ డెస్క్

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఛాయ్ వాలే బాబా దినచర్య ఇది. గత 40 ఏళ్లుగా రోజుకు పది కప్పుల టీ మాత్రమే తాగుతూ ఆయన జీవిస్తున్నారు. ఏం తినకుండా, ఏం మాట్లాడకుండా సివిల్ సర్వీసెస్ ఉద్యోగార్థులకు ఉచిత కోచింగ్ అందిస్తున్నారు. ఇప్పుడు మహాకుంభమేళాకు వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. పలువురు పేపర్‌పై రాసిన ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను రాతపూర్వకంగా ఇస్తున్నారు. ప్రతాప్‌గఢ్‌కు చెందిన దినేశ్ స్వరూప్ బ్రహ్మచారి తొలుత టీ అమ్మేవారు. ఆ తర్వాత సన్యాసిగా మారారు. అక్కడి కొద్ది రోజుల తర్వాత ఆహారాన్ని తినడం మానేశారు. అప్పటి నుంచి టీతోనే జీవిస్తున్నారు. మౌనంగా ఉంటూ వాట్సాప్ ద్వారా ఎంతో మంది సివిల్ సర్వీసెస్ ఉద్యోగార్థులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. పలువురు శిష్యులు ఉద్యోగం సంపాదించి అధికారులుగా మారేలా శిక్షణ అందించారు. ఇప్పటికీ అందిస్తున్నారు కూడా.ఛాయ్ వాలే బాబాతో తనకు ఐదేళ్లకుపైగా అనుబంధం ఉందని సివిల్ సర్వీస్ ఆశావహుడైన రాజేశ్ సింగ్ తెలిపారు. తాను ఆయన శిష్యుడినని, అవసరమైన ప్రతిసారి తమకు ఆయన మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. గురూజీ ఎప్పుడూ మౌనంగా ఉంటారని, తాము ఆయన హావభావాలు, వాట్సాప్ సందేశాల ద్వారా అర్థం చేసుకుంటామని పేర్కొన్నారు. ప్రశ్నలు రాసి ఇస్తే, రాతపూర్వంగా సమాధానాలు ఇస్తారని వెల్లడించారు.

**ఛాయ్ వాలే బాబా లక్ష్యం ఇదే!**

"సివిల్ సర్వీస్ ఆశావహులకు బాబా వాట్సాప్ ద్వారా స్టడీ నోట్స్ అందిస్తారు. ఆయన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా తన సమాధానాలతో ప్రశ్నలను పరిష్కరిస్తారు. ఓసారి అడిగితే విద్యార్థులకు విద్యను అందించడం, వారు అధికారులుగా మారేందుకు సహాయం చేయడమే తన లక్ష్యమని చెప్పారు. మౌనంగా ఉండి శక్తిని కూడబెట్టుకుంటానని, దానిని ప్రపంచ సంక్షేమం కోసం ఉపయోగిస్తానని బాబా తెలిపారు" అంటూ రాజేశ్ సింగ్ వివరించారు.

**కుంభమేళాలో ఆకర్షణగా ఎందరో సాధువులు**

అయితే ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా వేళ ఎందరో సాధువులు విచిత్ర వేషధారణల్లో కనిపిస్తున్నారు. గ్రెయిన్ బాబా, రుద్రాక్ష బాబా, అంబాసిడర్ బాబాగా ప్రసిద్ధిగాంచిన సాధువులు సందర్శకులను ఆకర్షిస్తున్నారు. ఇప్పుడు ఛాయ్ వాలే బాబా కూడా యాత్రికులను ఆకట్టుకుంటున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in





# బాలయ్యను `బాల` అంటూ ముద్దుగా పిలిచిన హీరోయిన్!

నటసింహ బాలకృష్ణ పేరెత్తితే అంతా భయపడతారు. ఆయన ఫేస్ లో సీరియస్ నెస్ చూసి దూరంగా ఉండటానికే చాలా మంది ట్రై చేస్తారు. ఇది అందిరికీ తెలిసిన విషయమే. కానీ బాలయ్య ప్రేమిస్తే ఆ ప్రేమ ఎలా ఉంటుందన్నది ఆయన దగ్గర ఉన్న వాళ్లకు, ఆయనతో కలిసి పనిచేసిన వారికి మాత్రమే బాగా తెలుసు. ఆయనెంత సీరియస్ గా ఉంటారో ఎలాంటి కల్మషం లేకుండా ఉంటారో అంతకు రెండింతలు ఎక్కువగా ప్రేమాభిమానం ఎదుట వారిపై చూపించడం మాత్రం ఆయనకే చెల్లింది.

అందుకే బాలయ్యతో పనిచేసిన వారంత తప్పక తమ అనుభవాన్ని పంచుకుంటారు. తాజాగా బాలకృష్ణ హీరోగా నటించిన `డాకు మహారాజ్` చిత్రంలో శ్రద్దా శ్రీనాథ్ కూడా నటించిన సంగతి తెలిసిందే. మరి శ్రద్దా శ్రీనాథ్ బాలయ్యను ఎంత ముద్దుగా పిలిచిందో తెలిస్తే షాక్ అవుతారు. బాలయ్య-శ్రద్దా మధ్య అంత ర్యాపో ఉందా? అని స్టన్ అవ్వడం ఖాయం అవును. ఈ విషయం గురించి స్వయంగా శ్రద్ధా శ్రీనాద్ ఓ ఇంటర్వ్యూలో చెప్పకొచ్చింది.అందుకే బాలయ్యతో పనిచేసిన వారంత తప్పక తమ అనుభవాన్ని పంచుకుంటారు. తాజాగా బాలకృష్ణ హీరోగా నటించిన `డాకు మహారాజ్` చిత్రంలో శ్రద్దా శ్రీనాథ్ కూడా నటించిన సంగతి తెలిసిందే. మరి శ్రద్దా శ్రీనాథ్ బాలయ్యను ఎంత ముద్దుగా పిలిచిందో తెలిస్తే షాక్ అవుతారు. బాలయ్య-శ్రద్దా మధ్య అంత ర్యాపో ఉందా? అని స్టన్ అవ్వడం ఖాయం అవును. ఈ విషయం గురించి స్వయంగా శ్రద్ధా శ్రీనాద్ ఓ ఇంటర్వ్యూలో చెప్పకొచ్చింది.బాలకృష్ణ గారు సెట్ లో తోటి నటులతో ఎంతో సరదాగా ఉంటారు. ఆయన్ని సర్ అని పిలిస్తే కోపం వస్తుంది. అలా ఒకసారి నేను సర్ అని పిలిస్తే కోపడ్డారు. ఆ పిలుపేంటి? బాల అని పిలువు అని చెప్పారు. అలా పిలిస్తేనే ఆయనకు ఎంతో ఇష్టం. చాలా సరదాగా ఉండే మనిషి. ఆయన సెట్ లో కి వస్తే అంతా ఉత్సాహమే. ఎంతో సీనియర్ నటుడైనా దర్శకుడు చెప్పింది ఎంతో శ్రద్దగా వింటారు. చాలా సినిమాల్లో నటించాను అనే భావన ఎక్కడా చూపించరు` అంది. బాలయ్యతో పనిచేసిన హీరోయిన్లు ఎంతో స్నేహంగా మెలుగుతారు. ఇదే రకమైన ఎక్స్ పీరియన్స్ ని షేర్ చేసు కుంటారు. గతంలో ప్రగ్యా జైశ్వాల్, సోనాల్ చౌహాన్ ఇలా కొంత మంది భామలు బాలయ్య మంచి తనం గురించి ఎన్నో సందర్భాల్లో చెప్పకనే చెప్పారు. ప్రగ్యా జైశ్వాల్ బాలయ్య హీరోగా నటిస్తోన్న ` అఖండ తాండవం`లోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే.



# 'రెట్రో'.. వచ్చేది ఆరోజే

ఈ వేసవికి 'రెట్రో'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు కథానాయకుడు సూర్య ఆయన.. పూజా హెగ్డే జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కించారు. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా మే 1న థియేటర్లలోకి రానుంది ఈ విషయాన్ని చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను అభిమానులతో పంచుకుంది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో ముస్తాబైన చిత్రమిది ఇందులో సూర్య మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.





# ఆ ఒక్క షరతుతో.. ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా?

ప్రస్తుతం భారత క్రికెట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై చర్చ సాగుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టిన బుమ్రా 32 వికెట్లతో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సొంతం చేసుకున్నాడు. కానీ, సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేదు. మొదటి ఇన్నింగ్స్ సమయంలోనే వెన్ను నొప్పితో ఇబ్బందిపడినట్లు బుమ్రా పేర్కొన్నాడు. బీసీసీఐ వైద్యబృందంతో కలిసి స్కానింగ్‌కూ వెళ్లొచ్చాడు. అయితే, అతడి గాయం పరిస్థితిపై మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లకు బుమ్రా విశ్రాంతి తీసుకుంటాడని ఇప్పటికే క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. కానీ, వచ్చే నెలలో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఐసీసీ టోర్నీలో బుమ్రా ఆడతాడా? లేదా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈక్రమంలో భారత అభిమానులకు సంతోషం కలిగించేలా కథనాలు వస్తున్నాయి.

జస్‌ప్రీత్ బుమ్రాను ఇంగ్లండ్‌తో సిరీస్‌కు పక్కనపెట్టి.. ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమయ్యేలా మేనేజ్‌మెంట్ చూస్తోన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, అందుకు ఓ షరతును పెట్టినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి జనవరి 12వ తేదీలోపు స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఆ తర్వాత కూడా మార్పులు చేసుకొనే అవకాశం ఉంటుంది. ఈక్రమంలో 15 మందితో కూడిన స్క్వాడ్‌లో తొలుత బుమ్రాకు ఛాన్స్ ఇస్తారని.. టోర్నీ ప్రారంభం (ఫిబ్రవరి 19 నుంచి మొదలు) నాటికి బౌలింగ్ వేసేంత ఫిట్‌నెస్ సాధిస్తేనే అతడికి తుది జట్టులో అవకాశం కల్పించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు షమీ పరిస్థితి కూడా డోలాయమానంలో ఉంది. కనీసం షమీ తుది జట్టులో ఉన్నా భారత బౌలింగ్‌కు ఇబ్బంది ఉండదు. వీరిద్దరూ లేకపోతే మాత్రం ఇతర జట్లతో పోలిస్తే బౌలింగ్ విభాగం బలహీనంగా మారడం ఖాయం.

న్యూజిలాండ్ వైద్యుడితో సంప్రదింపులు..

వెన్నునొప్పితో బాధపడుతోన్న జస్‌ప్రీత్ బుమ్రా చికిత్స నిమిత్తం న్యూజిలాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కాటెన్‌ను సంప్రదించినట్లు సమాచారం. బీసీసీఐ మెడికల్ టీమ్‌తో కలిసి బుమ్రా పరిస్థితిని డాక్టర్ రోవన్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బుమ్రా వెన్ను నొప్పి తీవ్రతను ఇంకా అంచనా వేయలేదని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. బుమ్రా గాయం గ్రేడ్ 1 విభాగంలో ఉంటే.. అతడు కోలుకోవడానికి కనీసం రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుంది. గ్రేడ్ 2 అయితే ఆరు వారాలు పట్టొచ్చు. అన్నింటికన్నా తీవ్రమైన గ్రేడ్ 3 గాయమైతే విశ్రాంతి, పునరావాస కార్యక్రమానికి కనీసం మూడు నెలల సమయం పడుతుంది. అప్పుడు వచ్చే ఐపీఎల్‌లోనూ ఆడటం అనుమానమే.



# విడాకుల వార్తల వేళ.. వైరలవుతోన్న ధనశ్రీ వర్మ పోస్ట్

భారత స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ విడాకులకు సిద్ధమవుతున్నారంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ధనశ్రీ పెట్టిన తాజా పోస్ట్ వైరల్‌గా మారింది. కొన్ని రోజులుగా మీడియాలో వస్తోన్న వార్తల వల్ల తాను మానసిక వేదనకు గురవుతున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.

"కొన్ని రోజులుగా నేను, నా కుటుంబం కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. నిజానిజాలు తెలుసుకోకుండా అవాస్తవాలు రాస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా ట్రోల్స్ చేస్తున్నారు. ఈ విషయం నన్ను నిజంగా బాధిస్తోంది. నేను ఈ స్థాయికి రావడానికి ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్నాను. నేను మౌనంగా ఉంటున్నానంటే దాని అర్థం బలహీనంగా ఉన్నట్లు కాదు. సోషల్‌మీడియాలో ప్రతికూలత ఉన్నప్పటికీ ఇతరులపై కరుణ చూపాలంటే ధైర్యం అవసరం. నేను వాస్తవ పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని విలువలతో ముందుకుసాగాలనుకుంటున్నా. నిజం ఎప్పటికైనా విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం లేదు" అని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు ప్రస్తుతం ధనశ్రీ పోస్ట్ వైరల్ అవుతోంది.

కొన్ని రోజులుగా చాహల్ దంపతులు విడిపోతున్నారంటూ వార్తలు జోరుగా ప్రచారమవుతున్నాయి. వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం,

చాహల్ తన ఖాతా నుంచి సతీమణి ఫొటోలను తొలగించడంతో ఈ ఊహగానాలు మరింత బలపడ్డాయి. చాహల్ - ధనశ్రీవర్మ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. వీరు విడాకులు తీసుకుంటున్నారంటూ వార్తలు గుప్పమన్నాయి. ఆ తర్వాత స్పందించిన చాహల్ తాము విడిపోవడం లేదని తెలిపాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in